


అసత్య ప్రచారాలు చేస్తే పరువునష్టం కేసు వేస్తాం : టీజీపీఎస్సీ

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -11 శుక్రవారం 7 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఎస్‌సి వర్గీకరణ ముసాయిదా

# బిల్లుకు పచ్చజెండా

బిసి రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం

## పలు కీలక నిర్ణయాలకు ఆమోదం

సిఎం రేవంత్ అధ్యక్షతన ఏడుగంటల పాటు సుధీర్ఘ భేటీ
కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు



- రెవెన్యూ డివిజన్లు, నూతనమండలాల్లో 217 కొలువులు
- 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు,
- 10 జిల్లా కోర్టుల్లో 55 పోస్టులుమంజూరు
- ఎస్‌సి వర్గీకరణముసాయిదా బిల్లుకు పచ్చజెండా
- న్యాయపరమైన చిక్కులుతలెత్తకుండా
- తుది డ్రాఫ్ట్ ఉగాదినుంచి భూభారతి అమలు
- ఈ నెల12 నుంచి 27 వరకు అసెంబ్లీ బడ్జెట్‌సమావేశాలు
- నదీ జలాలఅంశంపై ప్రత్యేక కమిటీ
- 30వేలఎకరాల్లో ఫ్యూచర్ సిటీ
- ఒకే గొడుగుకిందకు మహిళా సంఘాలు
- 27కొత్త పర్యాటక ప్రదేశాలు అభివృద్ధి

హైదరాబాద్:మార్చి6(జర్నలిస్ట్ వార్త): నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాదికి జరిగే నష్టం పై రాష్ట్రంలో అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చిస్తామ ని, భేషజాలు లేకుండా అన్ని పార్టీల ను పి లుస్తామని, ఈ బాధ్యతలను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, సీనియర్ నాయకు డు జానారెడ్డికి అప్పగించాలని గురువా రం జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయిం చారు. అంతకు ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సుమారు ఏడుగంటల పాటు సుధీర్ఘం గా సమావేశమైంది.

## అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం


బాధ్యతగా ఎపికి సహకారం అందిస్తున్నాం
బడ్జెట్‌పై దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నాం
మీడియాతో కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్

విశాఖపట్నం,మార్చి6(జర్నలిస్ట్ వార్త):
భారత్‌పై అమెరికా సుంకాల మోతపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. సుంకాల విషయమై చర్చలకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రులతో ఆయన చర్చలు జరుపుతున్నారని చెప్పారు. భారత్ ఎగుమతుల విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చర్చలు ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, వ్యాపార సంఘాల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. ఆర్థిక వేత్తలు, వివిధ వర్గాల మేధావులతో కేంద్ర బడ్జెట్‌పై విశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.మిగతా 2లో...



## లగచర్ల, హకీంపేటలో భూసేకరణపై స్టే

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
ఎనిమిది ఎకరాలపై అభ్యంతరం
2013 భూసేకరణ చట్టం ప్రకారంపరిహారం
చెల్లించటం లేదనిపిటిషనర్ ఆరోపణ విచారణ
వచ్చే నెల 7కు వాయిదా వేసిన న్యాయస్థానం




## బ్యాంకింగ్ వ్యవస్థలోకి 1.9 లక్షల కోట్లు తేనున్న ఆర్బీఐ

బ్యాంకింగ్ వ్యవస్థలోకి నిధులు జొప్పించేందుకు ఆర్బీఐ చర్యలు
ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ ద్వారా ప్రభుత్వ సెక్యూరిటీల కొనుగోలు

దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలోకి భారీగా నిధులను జొప్పించేందుకు ఆర్బీఐ మరోసారి చర్యలు ప్రకటించింది. ఏ విధంగా బ్యాంకింగ్ వ్యవస్థలకు నిధులు అందుబాటులోకి తీసుకొస్తామనే ప్రక్రియను వెల్లడించిందిమిగతాది 2లో...




## బీజేపీ ఎమ్మెల్సీకి ప్రధాని అభినందనలు

న్యూఢిల్లీ,మార్చి6(జర్నలిస్ట్ వార్త): : తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంతో కొత్తగా ఎన్నికైన మల్క కొమరయ్య, అంజిరెడ్డిని ప్రధాని మోదీ అభినందించారు. బీజేపీకి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.మిగతాది 2లో...



## ప్రజా సమస్యలపై ఇక

# చట్టసభల్లో నిలదీస్తాం

కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు
ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చండి
ఎమ్మెల్సీల విజయంతో మా బాధ్యత పెరిగింది
సిఎం రేవంత్ గాలి మాటలకు సమాధానం చెప్పాలా
మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



## ప్రమాదమని తెలిసీ 8 మందిని

# పణంగా పెట్టారు




గతంలోనే హెచ్చరించిన సర్వే సంస్థలు
కమిషన్ల కోసం రేవంత్ అండ్ కో కక్కుర్తిపడ్డారు
ఎనిమిది మంది బలి కావడానికి వారే కారణం
ధ్వజమెత్తిన కెటిఆర్
సొరంగ ప్రమాదంపై దర్యాప్తునకు డిమాండ్

హైదరాబాద్ మార్చి6(జర్నలిస్ట్ వార్త):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇంకొంతమంది మంత్రులు కమీషన్ల కోసం కక్కుర్తి పడడంతోనే ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాదం జరిగిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు ఆరోపించారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్ గా ప్రకటించిన రెండు నివేదికలు ప్రభుత్వం దగ్గర ఉన్నప్పటికీ తమ సొంతలాభం కోసం టన్నెల్ పనులు కొనసాగించి ఎనిమిది మందిని బలిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనం వృథా చేయడంతో పాటు ఎనిమిది కుటుంబాల్లో ఎడతెగని శోకానికి కారణమైన ప్రమాదానికి రాష్ట్ర కేబినేట్ బాధ్యత వహించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మిగతాది 2లో...

# కేరళ నుండి జాగిలాలు..

కేరళ నుండి ఆర్మీ హెలికాప్టర్లతో రెండు జాగిలాలను తీసుకొచ్చిన అధికారులు
ఎనిమిది మంది చిక్కుకున్న ప్రాంతాలపై ప్రాథమిక అంచనాలు వేస్తున్న అధికారులు
బురద, మట్టిని తొలగించేందుకు రంగంలోకి వాటర్ జెట్లు

హైదరాబాద్ మార్చి6(జర్నలిస్ట్ వార్త):
ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది ఆచూకీని కనుగొనేందుకు కేరళ నుంచి ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా రెండు క్యాడవర్ జాగిలాలను రప్పించారు. కేరళ ప్రత్యేక పోలీసు బృందం, జిల్లా కలెక్టర్ సంతోష్, విపత్తు నిర్వహణ అధికారులతో సమావేశమైంది. ఎనిమిది మంది ఉన్న ప్రాంతాలపై ప్రాథమిక అంచనాలు వేస్తున్నారు.ఎస్ఎల్‌బీసీ సొరంగంలో బురద, మట్టి పేరుకుపోవడంతో పరిస్థితులు క్లిష్టంగా మారాయి. వాటిని తొలగించేందుకు అధికారులు వాటర్ జెట్‌లను ఉపయోగిస్తున్నారు. సొరంగంలో ఎనిమిది మంది చిక్కుకొని పదమూడు రోజులు అవుతోంది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, ర్యాట్ హోల్ మైన్స్, హైడ్రా తదితర సంస్థలకు చెందిన నిపుణులు బురద తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యారు.



# అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)
అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏపీకి కేంద్రంతో ముడిపడిన ప్రతి ప్రాజెక్టుకు ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నట్టు పునరుద్ఘాటించారు. విశాఖ ఉక్కు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. 'ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుంది. మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత ఆమోదం ఉంటుందన్నారు. ముఖ్యమైన అభిప్రాయాలు, సూచనలొస్తే సవరణలు చేసి బడ్జెట్‌ను ఆమోదిస్తాం. ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. జల్‌జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగునీరు అందిస్తున్నాం. మనం ఉపయోగించుకున్న వాటికే పన్ను చెల్లిస్తాం. కారు కొంటే దానిపైనే పన్ను చెల్లిస్తాం.. కొనని వారు చెల్లించరు. రోడ్డు వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారు. ప్రజలు పన్నులు చెల్లిస్తేనే రహదారులు నిర్మించగలిగేది' అని ఆర్థిక మంత్రి వివరించారు.కేంద్ర ప్రభుత్వంగా కాదు.. మా బాధ్యతగా ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందిస్తున్నాం అని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్..అన్నారు.. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత దేశ వ్యాప్తంగా చర్చలు నిర్వహిస్తున్నాం. మొదట ముంబైలో.. రెండో చర్చ విశాఖ లో నిర్వహించాం అన్నారు.. విశాఖలో బ్జడెట్ పై వివిధ వర్గాల ప్రజలను కలసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నాం అన్నారు.. ఇక, పోలవరం ప్రాజెక్ట్ కి అధిక ప్రాధాన్యత ఇచ్చాం.. కేంద్ర ప్రభుత్వంగా కాదు, మా బాధ్యతగా సహకారం అందిస్తున్నాం అన్నారు.. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ కు ఎక్కువ మొత్తం కేటాయించాం.. స్టీల్ ఎ÷-లాంట్ ను పునరాభివృద్ది చేయడానికి 11 వేల కోట్ల సహకారం అందిస్తున్నాం.. పారిశ్రామిక కారిడార్ కు.. కేంద్ర ప్రభుత్వం నుంచి అమరావతి రాజధానికి కూడా సహకారం అందిస్తున్నాం. కేంద్రం, రాష్ట్రం కలిసి చేస్తున్న అన్ని ప్రాజెక్టులకు లోటు లేకుండా కేటాయింపులు చేస్తున్నాం అన్నారు. అయితే, సాంకేతిక సమస్యలు వలన పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందన్నారు నిర్మలా సీతారామన్.. విభజన సమయంలో పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చాము. ఖచ్చితంగా పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తాం. అది జాతీయ ప్రాజెక్ట్ అని స్పష్టం చేశారు.. ఇక, 12 లక్షలు వరకు టాక్స్ కట్టే అవకాశం లేకుండా వెసులుబాటు ఇచ్చాము. సర్వీస్ సెక్టార్ లో నిర్దిష్టమైన ఆదాయం వస్తుంది. ఇతర దేశాలు తరహాలో మన దేశం అభివృద్ధి చెందాలి అంటే ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచించారు.. మరోవైపు.. నేను పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో నివసించి అక్కడ నీటి కష్టాలు అనుభవించాను. జల్ జీవన్ మిషన్ ద్వారా నేరుగా ఇంటికి మంచినీరు ఇచ్చే బృహత్తర ప్రాజెక్టును చేపడుతున్నాము. ఆత్మ నిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలు చేపట్టకపోతే వినాయక చవితికి విగ్రహం తయారుచేసే మట్టిని కూడా ఇతర దేశాలు నుంచి తెచ్చుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.. విశాఖకు సమీపంలో ఫార్మా రంగం అభివృద్ధికి బల్క్ డ్రాగ్ పరిశ్రమలు విస్తృత పరిచామని వెల్లడించారు..మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో సుంకాలు పెరిగే అవకాశం ఉందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లి అక్కడ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు. అమెరికా సుంకాల పెంపు ప్రభావం మన దేశ ఆర్థిక స్థితి మీద పడుతుందన్నారు.. నూతన పద్ధతులు ద్వారా ఆదాయపను చెల్లింపు విధానం అనేది పన్ను చెల్లింపుదారులకు సులభతరమైన మార్గంగా చేశామని తెలిపారు.. మూడు కోట్ల మంది మాత్రమే పన్ను చెల్లిస్తున్నారు.. కొత్త పన్ను వెసులుబాటు ద్వారా ఈ సంఖ్య మరింత తగ్గుతుందని ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

# లగచర్ల, హకీంపేటలో భూసేకరణపై స్టే

హైదరాబాద్ మార్చి6(జర్నలిస్ట్ వార్త):
లగచర్ల, హకీంపేటలో భూసేకరణ కోసం ప్రభుత్వం జారీ చేసిన నో టిఫికేషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చే సింది. అదేవిధంగా భూసేకరణపై తక్షణమే స్టే విధిస్తున్నట్లు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను వచ్చే నెల 7కు వాయి దా వేసింది. అయితే, లగచర్ల, హకీంపేట్ గ్రామాల్లోని భూ సేకరణ నోటిఫికేషన్‌లో పేర్కొన్న మొ త్తం 8 ఎకరాలపై కోర్టు అభ్యతరం వ్యక్తం చేసి స్టే ఇచ్చింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మా కంపెనీ కోసం రైతుల నుంచి భూములను సేకరించాలని ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే లగచర్ల భూములు ఇవ్వడానికి రైతులు వ్యతిరేకించారు. కలెక్టర్ మీద కూడా దాడి జరిగిం ది. దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి, రిమాండ్ చేశా రు. కొడంగల్ మాజీ ఎంఎల్ఏ పట్నం నరేందర్ రెడ్డి ఈ ఘటనలో అరెస్ట్ అయ్యారు. ఈ నేపథ్యం లో భూసేకరణ నోటిఫికేషన్ ప్రభుత్వం రద్దు చేసుకుంది. ఫార్మా కంపెనీ కోసం కాకుండా ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూసేకరణకు ప్రభుత్వం సంసిద్ధమైంది. మళ్ళీ నోటిఫికేషన్ జారీ చేసింది. లగచర్లలో భూసేకరణను వ్యతిరేకిస్తూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు. భూసేకరణ నిలు పు దల చేయాలని కోర్టును అభ్యర్థించారు.హకీంపేటలో కూడా భూసేకరణ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. శివకుమార్ అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. భూసేకరణ నోటిఫికేషన్‌ను నిలుపుదల చేయాలని కోరారు. ఇక్కడ ఇండస్ట్రియల్ పార్కు కోసం 351 ఎకరాల భూసే కరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే, 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించడం లేదంటూ పిటిషనర్ ఆరోపించారు. కాగా, మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం భూసేకరణకు నవంబర్ 30న, డిసెంబర్ 1న రెండు నోటిఫికేషన్లను ప్రభుత్వం విడుదల చేసింది. అందులో దుద్యాల మండలంలోని లగచర్ల , పోలేపల్లి , హకీంపేట్ , పులిచర్లకుంట తండా, రోటిబండ తండాల పరిధిలో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం 1,177 ఎకరాల భూసేకరణకు టీజీఐఐసీ ద్వారా ప్రభుత్వం నోటిఫికేషన్లు విడుదల చేసింది. అందులో 534 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా 643 ఎకరాలు పట్టా భూమి ఉంది. అయితే, భూనిర్వాసితులకు నష్ట పరిహారం కింద ఎకరాకు రూ.20 లక్షలు, 150 గజాల ప్లాటు, ఇంటికో ఉద్యోగం, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆయన గ్రామా ప్రజలకు హామీ ఇచ్చారు. దీంతో వారంతా భూసేకరణకు అంగీకరించారు. పోలేపల్లి, హకీంపేట్, లగచర్ల , పులిచర్లకుంట తండాలో ఇప్పటికే సర్వే కాగా పోలేపల్లి రైతులకు నష్ట పరిహారం అందించారు. రోటిబండ తండా పరిధిలో ఉన్న 17 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేసేందుకు అధికారులను రైతులు అడ్డుకున్న విష యం విదితమే.

# ప్రజా సమస్యలపై ఇక చట్టసభల్లో నిలదీస్తాం

హైదరాబాద్ మార్చి6(జర్నలిస్ట్ వార్త):
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి అఖండ విజయాన్ని కట్టబెట్టిన తెలంగాణ సమాజానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు . బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ విజయం తెలంగాణ సమాజానికి, ఉపాధ్యాయులకు అంకితం ఇస్తున్నామని అన్నారు.రెండు ఎమ్మెల్సీలు ఏక కాలంలో రావడం చాలా సంతోషం. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీని ఆదరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్దీ నెలల్లోనే కాంగ్రెస్ తో సమానంగా తెలంగాణ సమాజం బీజేపీకి ఎంపీ సీట్లు కట్టబెట్టింది . మూడు స్థానాల్లో
రెండు కీలకమైనవి. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానంలో బీజేపీని గెలిపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసం చేశాయని గ్రహించే రాష్ట్ర ప్రజలు బీజేపీని గెలిపించారని కిషన్ రెడ్డి అన్నారు. రెండు ఎమ్మెల్సీల విజయంతో బీజేపీ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి బీజేపీపైన అనేక తప్పుడు ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో బీజేపీని గెలిపించారని.. కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టారని కిషన్ రెడ్డి అన్నారు. శాసన మండలి, సభలో ప్రజల సమస్యలపైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం అన్నారు. శాసన మండలి, సభలో తెలంగాణ ప్రజల గుండె చప్పుడు వినిపిస్తాం. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉంది. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రెఫరండమని తాము అనడం లేదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇప్పటివరకైనా నెరవేర్చాలని గుర్తు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ గిఫ్ట్ మాకు అవసరం మాకు లేదు.. రాహుల్ గాంధీకి ఇచ్చుకోండి. తెలంగాణ ప్రజలు మాకు గిఫ్ట్ ఇస్తున్నారు.. ఇస్తారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని కిషన్ రెడ్డి కాంగ్రెస్‌ను విమర్శించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గాలి మాటలకు సమాధానం చెప్పాలా అని షన్‌రెడ్డి ప్రశ్నించారు.
సీఎం గాలి మాటలకు సమాధానం, సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి నాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు. ఆ ఆరోపణలకు ప్రజలే సరైన సమాధానం ఇచ్చారు. ప్రజా తీర్పు.. కాంగ్రెస్ పాలనకు చెంపపెట్టులాంటిదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని ఆ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నాం. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఇద్దరు ఎమ్మెల్సీలను కిషన్ రెడ్డి అభినందించారు.

## ప్రమాదమని తెలిసీ 8 మందిని

# పణంగా పెట్టారు

(మొదటి పేజీ తరువాయి)



ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగుతుందని ముందే రెండు నివేదికలు హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి, నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నా, కేవలం కమీషన్ల కోసమే పనులను నిర్వహించిందని కేటీఆర్ అన్నారు. ఆ నివేదికలలో చెప్పిన విధంగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎనిమిది కుటుంబాల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయయని ఆవేదన వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మొత్తం కేబినెట్ ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ రెండు నివేదికల అంశంపై స్పష్టతను ఇవ్వాలని.. హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన ఎనిమిది మంది కుటుంబాలతో పాటు రాష్ట్ర ప్రజల తరఫున ఈ అంశంపై పూర్తి వివరాలు విడుదల చేయాలని కేటీఆర్ అడిగారు. ఈ ప్రమాదానికి బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

..........................................................................

# అసత్య ప్రచారాలు చేస్తే పరువునష్టం కేసు వేస్తాం : టీజీపీఎస్సీ

హైదరాబాద్‌మార్చి6(జర్నలిస్ట్ వార్త):




తెలంగాణ పబ్లిక్ కమీషన్ (టీజీపీఎస్సీ) మొత్తం 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి సంబంధించి గతేడాది గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 27వ తేదీ వరకు మొత్తం 7 పేపర్లకు రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు మొత్తం 31,383 మంది క్వాలిఫై అవగా కేవలం 21,093 మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే 67.17 శాతం మాత్రమే పరీక్ష రాశారన్నమాట. దీని ప్రకారం ఒక్కో పోస్టుకు దాదాపు 38 మంది పోటీపడుతున్నారు. మరోవైపు గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల వెల్లడికి ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు చేస్తుంది. అయితే తాజాగా గ్రూప్ 1 ఉద్యోగాలపై కొందరు వ్యక్తులు తప్పుడు వార్తలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. తాజాగా వీటిపై స్పందించిన టీజీపీఎస్సీ ఆ వార్తలను ఖండించింది. సోషల్ మీడియాలో జరుగుతోన్న అసత్య ప్రచారంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. పరువునష్టం దావా వేస్తామంటూ కమిషన్ ప్రకటించింది. అతి త్వరలోనే గ్రూప్ 1 ఫలితాలు వెల్లడిస్తామని స్పష్టం చేసింది. మార్కుల జాబితాను వెబ్‌సైట్‌లో పెడతామని.. అభ్యర్థుల లాగిన్‌లో పేపర్ల వారీగా మార్కులు చేసుకోవచ్చని పేర్కొంది. అంతేకాకుండా గ్రూప్ 1 నియామక ప్రక్రియ పారదర్శకంగానే జరుగుతోందని, ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకున్నామనీ పేర్కొంది. సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను అభ్యర్థులు నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. టీజీపీఎస్సీ గ్రూప్ -1 పోస్టుల అమ్మకమంటూ సోషల్‌మీడియాలో గత కొన్ని రోజులుగా జోరుగా ప్రచారం జరగడంతో టీజీపీఎస్సీ స్పందించింది. తప్పుదోవ పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న వారిపై మార్చి 5 బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అలాగే సైబర్ క్రైమ్స్ డీసీపీకి సైతం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. గ్రూప్ 1 ఆశావాహుల్లో అపోహలు, గందరగోళం సృష్టించేందుకు నకిలీ వార్తలను ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ పరువునష్టం దావా వేసినట్టు కమిషన్ ఇన్‌చార్జి కార్యదర్శి సుమతి తెలిపారు. గ్రూప్1 ఫలితాలను పారదర్శకంగా ప్రాసెస్ చేస్తున్నామని, ఏ అభ్యర్థికీ అన్యాయం జరగదని హామీ ఇచ్చారు.

# బీజేపీ ఎమ్మెల్సీకి ప్రధాని అభినందనలు

తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంతో కొత్తగా ఎన్నికైన మల్క కొమరయ్య, అంజిరెడ్డిని ప్రధాని మోదీ అభినందించారు. బీజేపీకి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో కలిసి పనిచేస్తున్న తమ పార్టీ కార్యకర్తలను చూసి గర్విస్తున్నానన్నారు. కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గపు ఎమ్మెల్సీలుగా బీజేపీ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. కొమరయ్య విజయం రెండు రోజుల క్రితమే ఖరారుకాగా, పట్టభద్రుల ఫలితం బుధవారం వెలువడింది. కాగా, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో.. రెండో ప్రాధాన్య ఓట్లతో అంజిరెడ్డి గెలుపొందారు. రెండు రోజుల పాటు జరిగిన కౌంటింగ్ ప్రక్రియ అడుగడుగునా ఉత్కంఠ రేపింది. బీజేపీ-కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య 'నువ్వానేనా' అన్నట్టుగా గెలుపు దోబూచులాడింది. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో పట్టభద్రుల స్థానానికి మొత్తం 2,52,029 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 28,686 ఓట్లు చెల్లలేదు.వీటిలో 75,675 బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి, 70,565 కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి, 60,419 ఓట్లు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు వచ్చాయి. నిబంధనల ప్రకారం మొదటి ప్రాధాన్యతలోనే 1,11,672 ఓట్లు పొందిన అభ్యర్థిని విజేతగా ప్రకటించాలి. కానీ మొదటి ప్రాధాన్యంలో ఏ అభ్యర్థికి కూడా అన్ని ఓట్లు రాలేదు. దీంతో రెండో ప్రాధాన్య ఓట్లు లెక్కించారు. మొత్తం 56 మంది పోటీచేయగా, రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించేందుకు గాను 54 మందిని ఎలిమినేట్ చేస్తూ వచ్చారు. చివరకు బీజేపీ అభ్యర్థికే అత్యధిక ఓట్లు వచ్చాయి. గెలుపు కోటాకు అవసరమైన ఓట్లు రాకపోయినా 5వేల పైచిలుకు ఓట్ల ఆధిక్యం ఉండడంతో మూడో ప్రాధాన్యానికి వెళ్లకుండా అంజిరెడ్డి గెలిచినట్టు అధికారులు ప్రకటించారు.

# ఎస్‌సి వర్గీకరణ ముసాయిదా బిల్లుకు పచ్చజెండా

(మొదటి పేజీ తరువాయి)
కేబినెట్‌లో తీసుకున్న నిర్ణ యాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ మీడియాకు వెల్లడించారు. సుప్రీం తీర్పు మేరకు వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని సిఎం స్పష్టం చేశారని%ూ%ఆ తర్వాత వెంటనే షమీమ్ అక్తర్ కమిషన్‌ను నియమించినట్టు మంత్రి పొం గులేటి వివరించారు. ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. ఎస్సీ కులాల వర్గీకరణపై డాక్టర్ జస్టిస్ షమీ అక్తర్ కమిషన్ మార్చి 2 వ తేదీన తమ రెండో నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందన్నారు. ఫిబ్రవరి 3వ తేదీన కమిషన్ ఇచ్చి న మొదటి నివేదికలో చేసిన సిఫారసులను ఎలాంటి మార్పులు చేర్పులు లేకుండా యధాతథంగా ధ్రువీకరించిందని తెలిపారు వివిధ వర్గాల నుంచి వచ్చిన 71 విజ్ఞప్తులను రెండో విడతలో కమిషన్ పరిశీలించిందని, కమిషన్ ఇచ్చిన నివేదిక లోని అంశాలపై కేబినెట్‌లో చర్చ జరిగిందన్నారు. న్యాయ పరమైన చిక్కులు లేకుండా న్యాయ నిపుణుల సలహాలతో బిల్లు ముసాయిదాకు తుది మెరుగులు దిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారన్నారు.ఫ్యూచర్ సిటీ డెవెలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు కు నిర్ణయం తీసుకున్నామన్నారు. 7 మండలాలు, 56 గ్రామాలతో ఎఫ్ సీడీఏ ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం తెలిపిందన్నారు. నాగార్జునసాగర్ హై వే నుంచి శ్రీశైలం హైవే మధ్యన ఉన్న దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్‌సిటీని అభివృద్ధి చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. 36 గ్రామాలను హెచ్‌ఎండిఏ పరిధి నుంచి తొలగించి ఎఫ్‌సిడిఎకు అప్పగిస్తారని, ఫ్యూచర్ సిటీ డెవెలప్మెంట్ అథారిటీకి రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ కలిపి 90 పోస్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. ఖహెచ్‌ఎండిఏ పరిధిని రీజినల్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాలనే ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందన్నారు. మొత్తం 11 జిల్లాలు, 104 మండలాలు, 1355 గ్రామాలతో హెచ్‌ఎండిఏ పరిధి పెరుగనుందన్నారు. ఈ విస్తరణతో కొత్తగా 332 రెవెన్యూ గ్రామా లు హెచ్‌డిఏ పరిధిలో కలుస్తాయన్నారు. ఖ ఇందిరా మహిళా శక్తి మిషన్ 2025 పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా కొత్త పాలసీని ప్రభుత్వం రూప కల్పన చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాలు సెర్పఅధ్వర్యంలో, పట్టణ ప్రాంతాల్లో మెప్మా అధ్వర్యంలో తమ కార్యకలాపాలు చేపడుతున్నాయన్నారు. ఇకపై రాష్ట్రంలోని అన్ని మహిళా శక్తి సంఘాలను ఒకే గొడుగు కిందకు తీసుకు రానున్నామన్నారు. ఇందిరా మహిళా శక్తి సంఘాల్లోని సభ్యుల రిటైర్మెంట్ వయస్సును 60 ఏండ్ల నుంచి 65 ఏళ్లకు పెంచి గ్రూప్ ల్లో చేరే కనీస వయస్సును 18 ఏళ్ల నుంచి 15 ఏళ్ల కు తగ్గించామన్నారు. టీటీడీ బోర్డు తరహాలో యాదగిరిగుట్ట లక్ష్మినరసింహ స్వామి ఆలయ బోర్డు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అందుకు వీలుగా తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రిలీజియస్ ఇన్స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్ యాక్ట్ -1987 కు సవరణలు చేయనున్నామన్నారు. తెలంగాణ టూరిజం పాలసీ 2025-2030 కి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 27 స్పెషల్ టూరిజం ఏరియాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. రాబోయే 5 ఏళ్లలో రూ.15 వేల కోట్ల పెట్టుబడులు, 3 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో కొత్త పాలసీకి రూపకల్పన చేశామన్నారు.
మే నెలలో జరిగే మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ లో ఆతిథ్యం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. దాదాపు 140 దేశాలు పాలుపంచుకునే ఈ వేడుకలను తెలంగాణ కు ప్రపంచంలో పేరు తెచ్చేలా నిర్వహించాలని నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ౧-10954 గ్రామ పరిపాలన అధికారుల నియామకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవో నియమించాలని నిర్ణయం తీసుకుందన్నారు. గతంలో వీఆర్వో, వీఆర్‌ఏలుగా పని చేసిన వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు.

## పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఏసిపి



రాయపర్తి/మార్చి 6(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని గురువారం వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## గురు స్వామి పరుపులు కంపెనీలో
# అగ్ని ప్రమాదం







తల్లాడ/మార్చి6(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం మల్లారం గ్రామంలో గురు స్వామి పరుపులు కంపెనీలో అగ్ని ప్రమాదం సంబందింని ఎస్సై కొండలరావు తెలిపారు. గురువారం సంఘటన స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ తల్లాడ మండలం చెందిన వస్త్ర మద్ది రామయ్య కి చెందిన పరుపుల ఫ్యాక్టరీలో సుమారు మూడు గంటలు సమయములో విద్యుత్ వైర్లు తెగి ఒక్కసారిగా మంటలు చెలరేగాయాన్నారు. అది గమనించిన సానికులు డాక్టర్ ల సహాయంతో నీటితో మంటలు అదుపు చేయటానికి ప్రయత్నించారు. సమాచారం అందుకున్న అగ్ని సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకోటానికి మనంటను పూర్తిగా అదుపు చేశారు. ఈ సంఘటనలో పరుపుల తయారి మిషనరీ ముడి సామాగ్రి వాహనాలు పూర్తిగా కాలిపోయాయి,ఆస్తి నష్టం అంచనా విలువ 30 లక్షలు నష్టం జరిగిన్నారు. పరుపులు కంపెనీలో అదృష్టవశాత్తు ఎవరికి ప్రాణం నష్టం జరగలేదని వివరించారు.

## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యాయత్నం



రాయపర్తి/మార్చి6(జర్నలిస్ట్ వార్త): పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యయత్నం చేసుకున్న సంఘటన గురువారం మండలంలోని ఎర్రకుంట తండ గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్రకుంట తండా కు చెందిన భూక్య మల్లు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన మూడున్నర ఎకరాల వరి పొలం ఎండిపోవడంతో బోరు వేసుకునే ప్రయత్నం చేస్తుండగా ప్రక్క పొలం యజమాని సపావాత్ దాలియా కుటుంబ సభ్యులు బోర్ వేయకుండా అడ్డుకున్నారు. దీనికి ఇరువురు పోలీస్ స్టేషన్ కు రాగ ఎస్సై తనను తన కుమారుని ఇష్టరీతిన తిట్టడంతో మనస్థాపానికి గురైన భూక్యమల్లు తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పురుగుల మందు తాగిన విషయం గమనించిన కుటుంబ సభ్యులు మల్లు ను హుటా హుటిన ఆస్పత్రికి తరలించారు. సాయంత్రం కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్ ముందు రాస్తారోకో ధర్నాకు దిగడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. భూక్యబాలాజీ, ఐలమ్మ,సుజ్జి,చంద్రకళ, బుజ్జి,సోమన్న, నర్సింహ, శంకర్, వెంకటేష్ రాజు, బికోజి తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి పట్టణం లో
# పందులు,కోతుల స్వైరవిహారం





సత్తుపల్లి/మార్చి6(జర్నలిస్టు వార్త): సత్తుపల్లి పట్టణం లో అన్ని వార్డ్ లలో పందులు, కోతులు స్వైరవిహారం చేస్తూ పట్టణ ప్రజలని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి కొన్ని వార్డు లలో డ్రేనేజి లు మురికి కూపంగా మారడం తో అవి పందులకి ఆవాసంగా మారుతున్నాయి. యజమానులు సైతం జీవాలను ఊరిపై వదిలివేయడంతో ఖాళీ ప్రదేశాలను వాటి నివాస ప్రాంతాలుగా చేసుకొని స్వైరవిహారం చేస్తున్నాయి. అదేవిధంగా పట్టణంలో ఏప్రాంతం చూసిన కోతులు మందలుగా చేరి దారిన పోయే వారి వెంటబటుతూ చేతిలో ఉన్న వస్తువు లను లాక్కెళ్లి పోతున్నాయి, ఇళ్లలో దూరి బీభత్సం చేస్తూ కరుస్తున్నాయి, చిన్నపిల్లలు స్కూల్ వెళ్ళాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్ళవలసి వస్తుంది. మున్సిపల్ సిబ్బంది నిత్య పర్యవేక్షణ పెట్టి తమను ఈ పందులు, కోతుల బెడద నుండి కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.







## ఆకేరువాగు పరివాహక ప్రాంతంలో
# పర్యటించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**- సొంత ఖర్చులతో పరిశుభ్రత పనులు - కృతజ్ఞతలు తెలుపుతున్న రైతులు**





పర్వతగిరి/మార్చి6(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం రోళ్ళకల్లు గ్రామ శివారులోని ఆకేరు వాగు పరివాహక ప్రాంతంలో గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పర్యటించారు. రైతాంగానికి సాగునీరు అందించేందుకు విడుదల చేసిన కెనాల్ కాలువ నీటిని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపిన వివరాల మేరకు ఉప్పరపల్లి గ్రామం నుండి కెనాల్ ద్వారా(ఎల్) పాయింట్ నుండి రోళ్ళకల్, రావూరు గ్రామాల మీదుగా ప్రవహించే ఆకేరు వాగులోకి సాగునీరు నిరంతరంగా అందేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. రైతులకు నీటి కొరత సమస్య తలెత్తకుండా ఉండేందుకు, ఎస్సారెస్పీ ల్యాబర్తి, బొక్కలగూడెం గ్రామాలలో స్వంత ఖర్చుతో కాలువలను శుభ్రపరిచి నీటి ప్రవాహాన్ని మెరుగుపరిచేలా చర్యలు చేపట్టారు. దీంతో, ఆయా ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు సమృద్ధిగా నీరు అందుతుందని తెలిపారు. వర్ధన్నపేట కోనారెడ్డి చెరువుకు ఫీడర్ ఛానల్ ద్వారా వెళ్లే మార్గంలో కాలువను శుభ్రం చేయించారు. ఎస్సారెస్పీ కెనాల్ కాలువలో కొన్ని ప్రాంతాల్లో మట్టి కట్టలు ఏర్పడటం వల్ల వర్ధన్నపేట నియోజకవర్గం వైపు నీటి ప్రవాహం సరిగ్గా జరగడం లేదని గుర్తించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, స్వంత ఖర్చుతో హిటాచి మెషిన్ ఏర్పాటు చేసి, ఆ మట్టికట్టలను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ఈ ప్రయత్నంలో నీటి ప్రవాహం పునరుద్ధరించబడిందని, రైతులకు సాగునీరు నిరాటంకంగా అందే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఎమ్మెల్యే నాగరాజు కృషి వల్ల కాలువల ద్వారా నీరు నిరంతరాయంగా అందుతుందన్న ఆనందంతో, స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతుల సమస్య అర్థం చేసుకుని, తక్షణ చర్యలు తీసుకున్నందుకు ఎమ్మెల్యేకి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. రైతులకు ఎప్పుడూ అండగా అంటూ ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు

## పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ







భూపాలపల్లి/మార్చి6(జర్నలిస్ట్ వార్త): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతం గురించి చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగా పరీక్ష నిర్వహించాలని, నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా లేదా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, అత్యవసర వైద్య సేవల కేంద్రం ఏర్పాటు, మరుగుదొడ్లు, కళాశాలలో ఎలాంటి వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య క్లోస్డ్ వాహనంలో నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించకూడదని, నిశిత పరిశీలనతో విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. వైద్య సేవల కేంద్రాన్ని పరిశీలించి మందులను పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యార్థులు ఏదేని అస్వస్థతకు గురైతే తక్షణ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో భూపాలపల్లితహసీల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ యుగంలో కేసుల ఆన్లైన్ ఫైలింగ్ అతిముఖ్యం

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు**

భూపాలపల్లి/మార్చి6(జర్నలిస్ట్ వార్త): డిజిటల్ యుగంలో కేసుల ఆన్లైన్ ఫైలింగ్ అతిముఖ్యంమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు అన్నారు. నేటి డిజిటల్ యుగంలో ఆన్లైన్ లో కేసులను ఎలా ఫైల్ చేయాలి అనే అంశాల మీద జిల్లా కోర్టులో గురువారం శిక్షణ కార్యక్రమం జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి,న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ లిటరసీ అనేది చాల ముఖ్యం అన్నారు. కేసుల ఈ ఫైలింగ్ విధానం తెలిసినప్పుడు దేశ వ్యాప్తంగా ఎక్కడైన కేసులను వేసుకునే వీలుంటుందని తెలిపారు. విలువైన సమయం, డబ్బులు పొదుపు అవుతాయని,ప్రయాణ భారం తగ్గుతుందని జడ్జి అన్నారు. ఈ సందర్భంగా రిసోర్స్ పెర్సన్లు అఖిల్ రెడ్డి, రవీందర్ రెడ్డి పి. పి. టి. ప్రెసెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ , చీఫ్ లీగల్




ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, స్పెషల్ పి. పి. ఎన్. విష్ణువర్ధన్ రావు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ శ్రీమతి అక్షయ, న్యాయవాదులు ఆనంద రావు, కనపర్తి కవిత, రవీందర్, రజినీకాంత్ , ఎన్. ప్రశాంత్ , ములుగు కోర్టు న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలను అమలు చేయడంలో
# కాంగ్రెస్ పార్టీ విఫలం

**-మాచర్ల భారతి**

**తల్లాడ/మార్చి6(జర్నలిస్ట్ వార్త):**



6 గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతీయ అన్నారు. గురువారం తల్లాడ స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నల్లమోతు మోహన్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అధికారంలో రావటానికి అనేక హామీలు ఇచ్చిదన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి నేటికీ 450 రోజులు అయినా అమలు చేయట్లేదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా, ఇచ్చిన పథకాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన ఫలితంగా తీవ్ర వ్యతిరేకతతో ఉన్న ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఆకర్షితులైన ప్రజలు అనుకూలంగా ఓట్లు వేసి అధికారాన్ని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ రైతు భరోసా, రైతు బీమా, మహిళలకు ఉచిత బస్సు, గ్యాస్, కరెంట్, మహాలక్ష్మి పథకంకింద 2500 పెన్షన్లు,భూమిలేని పేద కుటుంబాలకు కుటుంబానికి సంవత్సరానికి 12000 చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, తదితర ఆకర్షణీయమైన పథకాలతో అర్హులైన ప్రజలందరూ ఆశతో ఓట్లు వేసి అధికారాన్ని ఇచ్చారు. గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పథకాలను అమలు చేయని పక్షంలో పథకాలకు అర్హులైన ప్రజలందరిని సమీకరించి పోరాటాల నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, సేలం పకీరమ్మ, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, ముచ్చింతల చెన్నయ్య, షేక్ నన్నేసాహెబ్, పులి వెంకట నరసయ్య, మేడి బిక్షం, కట్టా దరగయ్య, గండమాల ఆనందరావు, కర్ల కంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి నగదు అందజేత






గణపురం/మార్చి(జర్నలిస్ట్ వార్త):
గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో గురువారం జలాశయ బోర్,వైర్ నిర్వాహకులు తోలుపు నూరి భరణి ధనరాజ్ దంపతులు ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ కి 10 116 రూపాయలను అందజేశారు. ఆలయంలో రేకుల షెడ్ నిర్మాణానికి తన వంతుగా అర్ధక సహాయం అందించమన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ముసునూరి నరేష్ ధనరాజ్ భరణి దంపతులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్ బండారు శంకర్ బూర రాజగోపాల్ మాదాసు అర్జున్ పాండవుల భద్రయ్య మాదాసు మొగిలి బటిక స్వామి తదితరు లు పాల్గొన్నారు.

## రాయపర్తి బీజేపీ శ్రేణులు సంబరాలు



రాయపర్తి/మార్చి6(జర్నలిస్ట్ వార్త):తెలంగాణ లో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండింటిలో బిజెపి అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో గురువారం మండల కేంద్రంలోనీ వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై బీజేపీ మండల అధ్యక్షుడు నూనె అనిల్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు బాణసంచ కాల్చి విజయోత్సవాలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మూడు స్థానాల్లో రెండింటిలో బిజెపి విజయం సాధించి విజయబావుటా ఎగురవేసిందని తెలంగాణాలో ఇదే పరంపర కొనసాగిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అసెంబ్లీ లో బిజెపి పాగా వేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి, జిల్లా నాయకులు గడ్డం నరేందర్,కృష్ణారెడ్డి, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్,మండల నాయకులు బద్రు నాయక్,సురేష్ నాయక్, గారే అశోక్, మందపురి రాజశేఖర్,యువమోర్చా కార్యకర్తలు సందీప్ యాదవ్, రాకేష్,సిద్దు,రాకేష్,వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి



రాయపర్తి/మార్చి6(జర్నలిస్ట్ వార్త):మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం ఏలియా కూతురు శ్రీ సృజన - ప్రశాంత్, బురహన్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అలకుంట్ల శ్రీనివాస్ కుతురు ఆశ్రిత - అరుణ్ కుమార్ ల వివాహ వేడుకలో గురువారం మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రంగు కుమార్ గౌడ్,కుక్కల భాస్కర్,అశ్రఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



రాయపర్తి/మార్చి6(జర్నలిస్ట్ వార్త):వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని బురహన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ గొల్లపల్లి రమేష్ బావ ముత్తారపు రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో కడియం అభివృద్ధి చేసింది ఏమీ లేదు

**-సిఐ ,ఎస్ఐ ని సస్పెండ్ చేయాలి -బిఆర్ఎస్ మాజీ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య**



**ధర్మసాగర్/మార్చ్ 6(జర్నలిస్ట్ వార్త):**
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీలో కలిసిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభివృద్ధి ఏం చేయలేదని బిఆర్ఎస్ కార్యకర్తలను హింసిస్తున్న ధర్మసాగర్ సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై జానీ పాషను సస్పెండ్ చేయాలని బిఆర్ఎస్ మాజీ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మాజీ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య మాట్లాడుతూ. ఘనపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు చేయడం జరిగిందని అన్నారు నియోజకవర్గానికి 800 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేసిన అని చెప్పుకుంటున్న కడియం శ్రీహరి ఎక్కడ అభివృద్ధి చేశారు చెప్పాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే నియోజకవర్గ అభివృద్ధి చెందిందని అప్పుడు మంజూరైన పనులే ఇప్పుడు జరుగుతున్నాయని అన్నారు. కడియం శ్రీహరికి దమ్ము ధైర్యం ఉంటే రాజీనామా చేసి ఎన్నికల్లో గెలవాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ప్రజలు కడియంకు రాజకీయ సమాధి చేసేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ కార్యకర్తలపై ఎనిమిది మందిపై కడియం కేసులు పెట్టి ఇవ్వడం జరిగిందని పోలీస్ వ్యవస్థతో బిఆర్ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులతో గురి చేస్తున్నారని అన్నారు పోలీసులు చట్ట పరిధిలో పనిచేయాలని కోరారు జానకపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ధర్మసాగర్ మండల ఉపాధ్యక్షులు కురుసపల్లి రమేష్ ను వాట్సాప్ గ్రూప్ లో కడియం కు వ్యతిరేకంగా మెసేజ్ పెట్టారని ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై జానీ పాషా రమేష్ ను తీసుకువెళ్లి ఇస్టానుసారంగా కొట్టడం జరిగిందని అది సరైన పద్ధతి కాదని తప్పు చేస్తే కేసులు నమోదు చేయాలని కొట్టడం సరికాదని అన్నారు. సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై జానీ పాష పై విచారణ చేసి సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని పార్టీ అండగా ఉంటుందని పిలుపునిచ్చారు.

### సీఐ,ఎస్ఐ లా పై చర్య తీసుకోవాలి.

ధర్మసాగర్ సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్ఐ జానీ పాషా సస్పెండ్ చేయాలని ధర్మసాగర్ బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కురుసపల్లి రమేష్ మాజీ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు నేను జానకిపురం గ్రామ వాట్సాప్ గ్రూప్ లో కడియం శ్రీహరి అతని అనుచరులు ఉన్న ఫోటో కింద జానకిపురం గ్రామంలో రాజకీయ దొంగలు ఉన్నారని నేను కామెంట్ పెట్టగా నాలుగు రోజుల తర్వాత నేను మడికొండలో పనిచేస్తుండగా ఇద్దరు కానిస్టేబుల్ వచ్చి ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఫోన్ గుంజుకొని ఎమ్మెల్యే వ్యతిరేకంగా పోస్టులు పెడతావా అంటూ బూతు మాటలు తిడుతూ గ్రామంలో ఫ్లెక్సీలు కడతావు అంటూ నన్ను ఇష్టానుసారంగా కొట్టారని తెలిపారు సాయంత్రం ఎస్సై జానీ పాషా గ్రూప్ లలో పోస్టులు పెడితే సహించేది లేదని ఇష్టం ఉన్నట్లు కొట్టి మరోసారి పోస్టులు పెడితే సహించేది లేదని హెచ్చరించారని కడియం అనుచరుల వలన సిఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై జానీ పాషా వలన ప్రాణాపాయం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు, కర్ర సోమిరెడ్డి, బొడ్డు ప్రభుదాస్, లాల్ మొహమ్మద్ మాజీ ఎంపిటిసి బొడ్డు శోభ తదితరులు పాల్గొన్నారు.

## గుబ్బల మంగమ్మ తల్లి దర్శనం చేసుకున్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధార్



**తల్లాడ /మార్చి6(జర్నలిస్ట్ వార్త):** కోర్సవారిగూడెం బుట్టాయిగూడెం మండలం ఏలూరు జిల్లాలో ఉన్న మాతృశ్రీ శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి ఆలయాన్ని గురువారం సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమం చేసి మొక్కులు చెల్లించుకున్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారి వెంట ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి.కిరణ్ కుమార్, కాపా మహేష్, జమాల్, బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

# కళా రంగంలో రాణిస్తున్న నట శిరోమణి నంద్యాల సత్య కుమారి

**తండ్రి ప్రోత్సాహంతో నాటక రంగ ప్రవేశం**



కల్లూరు/మార్చి 6(జర్నలిస్ట్ వార్త): ఆమె చక్కని ఆహార్యంతో రంగస్థల వేదిక పైకి ప్రవేశిస్తే ప్రేక్షకులు మై మరిచిపోతారు ఆమె నటన సౌరభవం రంజింప చేస్తుంది.స్త్రీ, పురుషుల పాత్ర ఏదైనా అలవోకగా జీవం పోసి రాణిస్తారు. సజీవదృశ్యమైన నాటకం తన ప్రాణంగా కళను పోషిస్తున్నారు. అక్షరజ్ఞానం లేని కళాకారిణి పద్యాలను సులువుగా చెప్పడం లో ఆమెకు ఆమె సాటి.పౌరాణిక నాటకంలో పద్యం పాడితే ప్రేక్షకులు పరవశించి పోతారు,ఒదిగి పోతారు. ఆమె ఎవరో కాదు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం ఎర్రబంజర్ గ్రామానికి చెందిన నంద్యాల సక్కు అలియాస్ సత్య కుమారి. పౌరాణికం, సాంఘికం, జానపద నాటకాలు, బుర్రకథలు ఇలా అన్ని రంగాల్లో ముప్పై ఏళ్లుగా అప్రతిహాత ప్రదర్శనలతో జాతీయ స్థాయి అవార్డులు సాధిస్తూ కళామతల్లి ముద్దుబిడ్డగాజిల్లాకు వన్నె తీసుకొచ్చారు.

### తండ్రి నుంచి అందిపుచ్చుకున్న కళ

పైళ్ళ రాఘవులు నాటకరంగ కళాకారుడు. ఆయన ఆరో సంతానంగా పుట్టిన సక్కును చిన్ననాటి నుంచి నాటకాల వద్దకు తండ్రి వెంట వెళ్లే వారు. దీంతో నాటకరంగంపై మక్కువ పెంచుకున్నారు. స్వతహాగా రంగస్థలం ప్రవేశం ఉన్న కుటుంబం కావడం, కళపై
అభిమానం, తండ్రి ప్రోత్సాహంతో... వీరయ్య నాయుడు, పిచ్చేశ్వరరావు గురువుల వద్ద శిక్షణ తీసుకొని ఆమె కూడా తన పదిహేనో ఏటే రంగస్థలంపై కాలు మోపారు. ఆనాటి నుంచి విభిన్న పాత్రలను పోషిస్తూ పలువురి ప్రశంసలతోపాటు



అనేక బిరుదులు, సత్కారాలు పొందారు. జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు సైతం గెల్చుకున్నారు. ఒక్కో ఏడాదిలో అరవైకిపైగా ప్రదర్శనలు చేస్తూ నాటకరంగంలో రాణిస్తున్నారు.

### ప్రత్యేక గుర్తింపు తెచ్చిన పాత్రలు

సత్యహరిశ్చంద్ర నాటకంలో చంద్రమతి పాత్రకు ఎక్కువ బహుమతులు తెచ్చి పెట్టాయి. బ్రహ్మం గారి నాటకంలో ఆదాంబీ, ఈశ్వరీ పాత్రలతో పాటు, రామాంజనేయ యుద్ధం నాటకంలో శాంతిమతి, తిరుపతమ్మ నాటకంలో తల్లి పాత్ర, పూలరంగడు నాట కంలో ఎస్సై పాత్ర ఇలా లింగబేధం లేకుండా కళాభిమానులను అలరించే పాత్ర లతో ఆహుతులను మెప్పిస్తున్నారు .

### అవార్డులు.. బిరుదులు


2016లో కళాసౌరభ అవార్డు అందు కున్నారు. 2017లో విశాఖపట్నంకు చెందిన మదర్ థెరిస్సా ఫౌండేషన్ ఉగాది పురస్కార్, 2018లో వే ఫౌండేషన్ జాతీయ స్థాయి కళాకారిణి అవార్డును, 2023 మార్చి 18 వ తారీఖున కళావాణి బిరుదు బంగారు అంగులీకం అందుకున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో అవార్డులు లభించాయి. గాంధర్వ గాయని, గాన సుధ, నటగానమంజరి, జూనియర్ గూడురు సావిత్రి, కళ సౌరోభామ, నటగాన కోకిల, నాట్య మయూరి, మాధుర్యగాన కోకిల, కళావాణి బిరుదులు అందుకున్నారు.

### కళలను ప్రోత్సహించాలి

రంగస్థలంలో అత్యంత ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తున్న సత్యకుమారి కళాభిమానాన్ని పొందారు. అంతరించిపోతున్న నాటక రంగంలో మొక్క వోని దీక్షతో నాటకాలను ప్రదర్శిస్తూ మన్నలను పొందుతున్నారు, నాటక రంగ కళాకారులను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని ఆమె కోరుతున్నారు. పౌరాణిక నాటకాలను ప్రదర్శిస్తూ తమ పాత్రను బ్రతికిస్తున్న కళా శిరోమణి నంద్యాల సత్యకుమారి కళాకారులకు స్ఫూర్తినిస్తుంది.



## ఆడపిల్ల ఇంటికి లక్ష్మిదేవి



సత్తుపల్లి/మార్చి6(జర్నలిస్టు వార్త):
ఆడపిల్ల జన్మిస్తే ఇంటికి లక్ష్మి దేవి వచ్చిందని భావించాలని మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయ కర్త ఎస్ డి సామ్రిన్ అన్నారు. భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం సత్తుపల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రి సీమంగ్ సెంటర్ లో భేటీ జన్మోత్సవ కార్యక్రమం నిర్వహించి ఆడపిల్లల కి జన్మనిచ్చిన తల్లులని సన్మానించారు. లింగ సమానత్వం, బాలికల వివాహాలు, మహిళా విద్యా, మహిళలకు సంబంధించిన చట్టాల పై అవగాహన కల్పించారు.

# విషపూరితమైన బాలీవుడ్ ని వదిలేశా

## : ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్



హిందీ సినీ రంగంపై ప్రముఖ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. విషపూరితంగా మారిన బాలీవుడ్ ను తాను వదిలేశానని ఆయన స్పష్టం చేశారు. బాలీవుడ్ కేవలం బాక్సాఫీస్ నంబర్లనే చూస్తోందని... క్రియేటివిటీకి అతి తక్కువ ప్రాధాన్యతను ఇస్తోందని దుయ్యబట్టారు. ప్రతి ఒక్కరూ అవాస్తవిక లక్ష్యాలను పెట్టుకుంటున్నారని... రూ. 500 కోట్లు లేదా రూ. 800 కోట్లు వసూలు చేసే సినిమాలను నిర్మించాలనుకుంటున్నారని అన్నారు. బాలీవుడ్ లో సృజనాత్మకత చచ్చిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన సొంత బాలీవుడ్ పరిశ్రమ పరిస్థితిని చూసి తాను ఎంతో అసంతృప్తి చెందుతున్నానని అనురాగ్ కశ్యప్ చెప్పారు. క్రియేటివిటీకి ప్రాధాన్యత లేని బాలీవుడ్ లో తాను ప్రయోగాలు చేయలేనని అన్నారు. బాలీవుడ్ లో అందరూ లాభాలను మాత్రమే చూస్తున్నారని చెప్పారు. 'నా మార్జిన్ ఎంత... నేను నష్టపోతానేమో... ఈ సినిమా వద్దు' అని బాలీవుడ్ నిర్మాతలు అంటుంటారని విమర్శించారు. సినిమా షూటింగ్ ప్రారంభంకావడానికి ముందు నుంచే సినిమాను ఎలా సేల్ చేయాలని ఆలోచిస్తుంటారని దుయ్యబట్టారు. దీనివల్ల మంచి సినిమా తీయాలనే ఆసక్తి కూడా చచ్చిపోతోందని అన్నారు. అందుకే తాను బాలీవుడ్ ని వదిలేయాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. వచ్చే ఏడాది తాను ముంబైని వదిలి వెళతానని అన్నారు. సినిమాల విషయానికి వస్తే... టాలీవుడ్ లో అడివి శేష్, మృణాళ్ ఠాకూర్ జంటగా నటించిన చిత్రంలో అనురాగ్ కశ్యప్ కీలక పాత్రను పోషించారు. ఈ సినిమా తెలుగు, హిందీ భాషల్లో విడుదల కాబోతోంది. విడుదల తేదీని ఇంకా ప్రకటించాల్సి ఉంది. మరోవైపు, అనురాగ్ కశ్యప్ బెంగళూరుకు షిఫ్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

# సాయిపల్లవి తరువాత రుక్మిణీ వసంత్



సాయిపల్లవి... మంచి నటి... అంతకు మించిన డాన్సర్. తెలుగు సినిమా అభిమానులు హీరోల డాన్సుల గురించి మాత్రమే కాకుండా తన డాన్స్ గురించి మాట్లాడుకునేలా చేసిన ఆర్టిస్ట్. అటు మోడ్రన్ స్టెప్పులు... ఇటు క్లాసికల్ డాన్సుల విషయంలో ఆమె వేగాన్ని అందుకోవడం మిగతా హీరోయిన్స్ కి చాలా కష్టమైన విషయమే. పద్ధతికి పట్టుచీర కట్టినట్టుగా కనిపించే సాయిపల్లవి, తాను పోషించిన ప్రతి పాత్రకు ఒక పవిత్రతను తీసుకొస్తుంది.అయితే సాయిపల్లవి అన్నిరకాల పాత్రలు చేయదు. ఆమె ఎంచుకునే పాత్రలు బలమైనవిగా... విభిన్నమైనవిగా ఉంటాయి. ఏదైనా ఒక పాత్ర గురించిన ప్రస్తావన వస్తే, ఈ పాత్ర సాయిపల్లవి అయితే బాగుంటుందని ఆడియన్స్ చెప్పే పరిస్థితి వచ్చేసింది. ఆమె కోసం కొన్ని కథలను .. పాత్రలను డిజైన్ చేస్తూ ఉండటంతో సాయిపల్లవి బిజీ అయిపోయింది. అందువలన సాయిపల్లవి స్థానంలో ఎవరిని తీసుకోవాలా అనే ఆలోచన చేస్తున్న మేకర్స్ కి ఇప్పుడు కనిపిస్తున్న ఒకే ఒక ఆప్షన్ రుక్మిణీ వసంత్.రుక్మిణీ వసంత్ బెంగుళూర్ బ్యూటీ. గ్లామర్ క్వీనేమీ కాదు... కానీ సాయిపల్లవి మాదిరిగానే ఏదో తెలియని ఆకర్షణ ఉంటుంది. కట్టూ... బొట్టూ... నవ్వు... నడక... ఇవన్నీ చూస్తే మన పక్కింటి అమ్మాయిలా అనిపిస్తుంది. 'సప్తసాగరాలు దాటి' సినిమాతో యూత్ కి కనెక్ట్ అయిన ఈ సుందరి.. భగీరా, భైరతి రణగళ్ సినిమాలతో మరింత క్రేజ్ ను సొంతం చేసుకుంది. ఆ సినిమాల అనువాదాలతో తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువైంది. సాయిపల్లవి కుదరదని చెప్పిన ప్రాజెక్టులు రుక్మిణి వైపు వెళుతున్నట్టుగా టాక్. నటన ప్రధానమైన పాత్రలకు ప్రాధాన్యతనిచ్చే రుక్మిణీ, తెలుగులో నిలదొక్కుకుంటుందేమో చూడాలి మరి.




# ఓటీటీకి మలయాళ మిస్టరీ థ్రిల్లర్!

మలయాళ సినిమాల పట్ల ఇతర భాషా ప్రేక్షకులకు ఆసక్తి పెరిగిపోయింది. అందువలన ఓటీటీ ద్వారా వస్తున్న మలయాళ సినిమాలకు మంచి ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో 'ది సీక్రెట్ ఆఫ్ ఉమెన్' సినిమా పట్ల అందరూ కుతూహలంతో ఉన్నారు. అలాంటి ఈ సినిమా త్వరలో 'సన్ నెక్స్ట్' ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది. అందుకు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చేసింది. ఈ సినిమాకి ప్రజేస్ సేన్ కథ .. స్క్రీన్ ప్లే అందించడమే కాకుండా, దర్శక నిర్మాతగాను వ్యవహరించాడు. నిరంజన అనూప్ .. అజూ వర్గీస్ .. శ్రీకాంత్ మురళి ప్రధానమైన పాత్రలను పోషించారు. జీనా – సెంథిల్, ఎల్డో – షీలా అనే రెండు జంటల మధ్య ఈ కథ నడుస్తుంది. వారి మధ్య ఉన్న సంబంధం ఏమిటి? అనుబంధం ఏమిటి? అనేది కథ. ఓటీటీ సినిమాల ద్వారా అజూ వర్గీస్ .. శ్రీకాంత్ మురళి .. నిరంజనా అనూప్ .. ఈ ముగ్గురూ కూడా ఇతర భాషా ప్రేక్షకులకు సుపరిచితులే. త్వరలోనే సన్ నెక్స్ట్ వారు స్ట్రీమింగ్ డేట్ సనౌన్స్ చేయనున్నారు. మిస్టరీ థ్రిల్లర్ జోనర్లో నడిచే ఈ కథ ప్రేక్షకులకు ఎంతవరకూ కనెక్ట్ అవుతుందనేది చూడాలి.

## జాన్వీ కపూర్ పుట్టిన రోజు సందర్భంగా

# ఆర్‌సి16 టీం నుంచి స్పెషల్ పోస్టర్

అందాల తార జాన్వీ కపూర్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి ఆర్‌సి16లో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఉప్పెన మూవీతో బాక్సాఫీస్ షేక్ చేసిన బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. నేడు (మార్చి 6) జాన్వీ కపూర్ పుట్టినరోజు సందర్భంగా ఆర్‌సి16 టీం స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. జాన్వీ కపూర్‌కు శుభాకాంక్షలను తెలియజేస్తూ మేకర్స్ సెట్ నుండి ఆమె స్టిల్‌ను రిలీజ్ చేశారు. అయితే ఇది బిహైండ్ ది సీన్‌కు సంబంధించిన స్టిల్. ఇది అఫీషియల్ లుక్ కాదు అని టీం క్లారిటీ ఇచ్చింది. మొదటి షెడ్యూల్ సమయంలో మైసూర్‌లో క్లిక్ చేసిన సాధారణ ఫోటో అని స్పష్టం చేశారు. జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్ వచ్చినప్పుడు అందరూ మెస్మరైజ్ అవుతారని టీం అంచనాలు పెంచేసింది. నవంబర్ 2024లో మైసూర్‌లో జరిగిన మొదటి షెడ్యూల్‌లో జాన్వీ కపూర్ పాల్గొన్నారు. హైదరాబాద్‌లో తాజాగా ప్రారంభమైన కొత్త షెడ్యూల్‌లోనూ జాన్వీ కపూర్ పాల్గొనబోతోన్నారు. ఈ షెడ్యూల్ 12 రోజుల పాటు కొనసాగుతుంది. హీరో, హీరోయిన్, ఇతర ఆర్టిస్టులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు.ఈ చిత్రంలో 'కరుణడ చక్రవర్తి' శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తుండగా, ప్రముఖ కెమెరామెన్ రత్నవేలు విజువల్స్ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు %=జ%16ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నాయి.




## శ్రీకాంత్ నటవారసుడు

# బిగ్ ప్లానింగ్స్



టాలీవుడ్‌లో 100 సినిమాల నటుడు అవ్వడం అంటే ఆషామాషీ కాదు. అలాంటి అరుదైన ఫీట్ వేసాడు ప్రతిభావంతుడైన శ్రీకాంత్. ఆరంభం విలన్ వేషాలతో మొదలై, ఆ తర్వాత కొన్ని సహాయపాత్రల్లో మెరిసి, కథానాయకుడిగా ఎదిగిన శ్రీకాంత్ 100 పైగా చిత్రాల్లో నటించాడు. అతడికి మెగా అండదండలు పుష్కలంగా ఉండటం ప్రధాన బలం. మెగాస్టార్ చిరంజీవిని అన్నయ్య అని పిలవడమేగాక, చిరు సినిమాల్లో శ్రీకాంత్ నటించాడు. మెగా హీరోల సినిమాల్లో కీలక పాత్రలను పోషించాడు.శతాధిక చిత్రాల కథానాయకుడు శ్రీకాంత్ తన కుమారుడు రోషన్ సినీకెరీర్ కోసం అద్భుత ప్రణాళికలు రచించారు. నిర్మలా కాన్వెంట్ సినిమాతో కెరీర్ ప్రారంభించిన రోషన్ ఆ తర్వాత పెళ్లి సంద–డిలో నటించాడు. ఈ రెండు సినిమాల్లో అతడి ఛామింగ్ లుక్స్, డ్యాషింగ్ యాటిట్యూడ్, నటన ఫ్యాన్స్ కు నచ్చాయి. ముఖ్యంగా టాలీవుడ్ లో మహేష్ తర్వాత అంత ఛామ్ ఉన్న కథానాయకుడిగాను రోషన్ కి గాళ్స్ లో ఫాలోయింగ్ ఉంది. అతడు నటించే ప్రతి సినిమాతో పరిణతి ని చూపాల్సి ఉంటుంది.ప్రస్తుతం రోషన్ కెరీర్ గురించి శ్రీకాంత్ పెద్ద ప్లానింగ్స్ తో ఉన్నారని సమాచారం. ఇప్పటికే వైజయంతి మూవీస్ లో స్పోర్ట్స్ డ్రామా- చాంపియన్స్ కోసం శ్రమిస్తున్న రోషన్, తదుపరి లింగుస్వామితో సినిమా చేయడానికి ఒప్పందం చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమాని చాలా తక్కువ సమయంలో పూర్తి చేసేలా ప్లాన్ చేసారు. రోషన్ తో సినిమాని పూర్తి చేసి తన మహాభారత్ ప్రాజెక్ట్ కోసం లింగుస్వామి ప్రణాళికలను సిద్ధం చేయాల్సి ఉంటుంది. అలాగే రోషన్ వరుస సినిమాలతో క్షణం తీరిక లేనంత బిజీ కానున్నాడని తెలిసింది. తెలుగులో నలుగురు దర్శకులు క్యూలో ఉన్నారు.. కొన్ని కథలు ఫైనల్ అవుతున్నట్టు తెలిసింది. వీటి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. రోషన్ నటించిన క్రీడా నేపథ్య సినిమా %–%చాంపియన్స్%–% ఈ ఏడాది విడుదల కానుంది.

# అందం ఉంది .. అలాంటి పాత్ర మళ్లీ ఒకటి

తెలుగు తెరకి నాజూకైన అందాన్ని పరిచయం చేసిన అతి కొంతమంది కథానాయికలలో ఆషికా రంగనాథ్ ఒకరు. తమలపాకు లాంటి కోమలత్వానికి ఆమె కొలమానంగా కనిపిస్తుంది. కాలేజ్ చదువు పూర్తి కాగానే ఈ కన్నడ బ్యూటీ 2016లో ఓ కన్నడ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. పాలరాతి శిల్పానికి ప్రాణం పోసినట్టుగా ఉన్న ఈ సౌందర్యరాశికి అక్కడి ప్రేక్షకులు నీరాజనాలు పట్టారు. దాంతో అక్కడ ఆమె వరుస సినిమాలు చేసుకుంటూ వెళ్లింది. కన్నడలో ఆషికా చాలామంది కుర్రాళ్ల ఆరాధ్య దేవతగా మారిపోయింది. దాంతో తెలుగు .. తమిళ భాషల నుంచి కూడా అవకాశాలు రావడం మొదలైంది. కన్నడతో పాటు తెలుగు .. తమిళ భాషల్లో చేయడం మొదలుపెట్టింది. అయితే తెలుగులో చేసిన 'నా సామిరంగ' మాత్రమే చెప్పుకోదగిన హిట్ గా నిలిచింది. ఆమె అందచందాలకు .. హావభావాలకు ఇక్కడి కుర్రాళ్లు కూడా గతంలోని తమ ఫేవరెట్ హీరోయిన్స్ ను మరిచిపోయారు. 'నా సామిరంగ' హిట్ తరువాత ఈ సుందరి జోరు పెరుగుతుందని చాలామంది అనుకున్నారు .. కానీ అలా జరగలేదు. ప్రస్తుతం ఆమె చేతిలో కన్నడ మూవీ 'గతవైభవ' ఉంది. అలాగే తమిళంలో కార్తి జోడీగా చేసే 'సర్దార్ 2' ఉంది. ఈ రెండు సినిమాలు హిట్ అయితే ఆమె కెరియర్ కి కొంతకాలం పాటు ఢోకా ఉండదనే చెప్పాలి. తెలుగులో 'విశ్వంభర' చేస్తున్నప్పటికీ, ఆ పాత్రకి గల ప్రాధాన్యత ఏమిటనేది తెలియదు. అందువలన 'నా సామిరంగ' సినిమాలో వంటి పాత్ర మరొక్కటి పడితే ఈ బ్యూటీ గ్రాఫ్ పుంజుకుంటుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

